Since 2004 RNI No.Ap Tel 14145/2004a

# పిడికిలి

స్పెషల్ ఎడిషన్

The Peoples Paper

రిపోర్టర్‌లు కావలెను

9866663153

సంపుటి : 019 సంచిక : 236 | శనివారం 21 - 02 - 2026 | చీఫ్ ఎడిటర్ : చామకూర రాజు | పేజీలు : 4 వెల : రూ. 5.00

# జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి

- 'ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏఐ శకం ఇప్పటికే మొదలైందని రేవంత్ రెడ్డి
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఏఐ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్య
- హైదరాబాద్‌లో ఏఐ రంగంలో పెట్టుబడి పెట్టాలని పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ అనువైన ప్రదేశం ఏఐ సదస్సులో రేవంత్ రెడ్డి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్ష
- జీఎస్టీ కౌన్సిల్‌లా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని భారత్ అందిపుచ్చుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి ఆరునెలలకు ఓసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని పేర్కొన్నారు. ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొన్న రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆలోచనలే మన జీవితాన్ని మార్చివేస్తాయని సీఎం పేర్కొన్నారు. వ్యాక్సిన్లు, విమానాల వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని మార్చాయని వివరించారు. మనిషికి ఎన్నో పరిమితులు ఉండొచ్చని, ఇప్పుడు మానవుని అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలను మనం చూస్తున్నామన్నారు. మనిషికంటే ఏఐ ఎక్కువ తెలివితేటలు కలిగి ఉందన్నారు. ప్రపంచంలోని టెక్ దిగ్గజాలని ఈ సదస్సుకు వచ్చాయన్నారు.

**జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి :** ఏఐ శకం ఇప్పటికే మొదలైందని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందని,


- మిగతా 2 లో

# ఏఐ సమ్మిట్ వద్ద కాంగ్రెస్ నిరసన




- రాహుల్ గాంధీని టార్గెట్ చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్
- ఏఐ సదస్సు వద్ద యూత్ కాంగ్రెస్ అర్ధనగ్న ప్రదర్శనపై దుమారం
- రాహుల్ గాంధీ దర్శకత్వంలోనే ఇదంతా జరిగిందన్న కిషన్ రెడ్డి
- ఇది యువతను, పారిశ్రామికవేత్తలను అవమానించడమేనని విమర్శ
- కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిపై మండిపడ్డ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- ఒకవైపు రేవంత్ ప్రశంసలు, మరోవైపు నిరసనలంటూ ఎద్దేవా

ఢిల్లీ : ఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' వద్ద యూత్ కాంగ్రెస్ కార్యకర్తలుగా భావిస్తున్న కొందరు చొక్కాలు విప్పి నిరసన తెలపడం తీవ్ర దుమారానికి దారి తీసింది. - మిగతా 2 లో




ఎన్ని ఆఫర్లు వచ్చినా జీవన్ రెడ్డి

## పార్టీలోనే ఉన్నారు

- ఆయనకు అవమానం జరగకూడదు: జగ్గారెడ్డి
- పరిస్థితులు అనుకూలించకపోవడంతో జీవన్ రెడ్డి ఓడిపోయారన్న జగ్గారెడ్డి
- కాంగ్రెస్ కష్టకాలంలో ఆయన పార్టీలోనే ఉంటూ పని చేశారన్న జగ్గారెడ్డి
- ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

# నాంపల్లి కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

- రెండు రోజుల వ్యవధిలోనే నాంపల్లి కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు
- ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు
- బాంబు పేలబోతోందని బెదిరించిన దుండగులు
- బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించిన పోలీసులు




# భారత్ తో సంబంధాల్లో కొత్త మలుపు

- వీసా సేవలను పునఃప్రారంభించిన బంగ్లాదేశ్
- ఢిల్లీలో వీసా సేవలను ప్రారంభించిన బంగ్లాదేశ్
- ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే కీలక నిర్ణయం
- త్వరలోనే బంగ్లాదేశ్ లో వీసా సేవలను




# వాట్ ఇస్ దిస్ ...? నికోలస్ ...జీ...?

- భవనం నిర్మాణంలో ఉండగానే పాఠశాల కు అనుమతులు.
- చేతులు తడిస్తే చాలు నిబంధనలకు నీల్లు.
- ఏసీబీకి చిక్కినా మారని అధికారుల తీరు
- కార్పొరేట్ పాఠశాలలకు ఆగమే ఘూల మీద అనుమతులు.
- శాంక్టా మేరియా ఇంటర్నేషనల్ స్కూల్ కు అప్పుడే అనుమతులా..
- అనుమతులకు ప్రతిపాదనలు పంపిన మండల ,జిల్లా విద్యాశాఖాధికారులపై చర్య తీసుకోవాలి




నిర్మాణం లో ఉన్న భవనం

**పిడికిలి విలేఖరి/ శంషాబాద్ :**

రాష్ట్రంలోని పలు ప్రభుత్వ శాఖల్లో ఉన్న అవినీతిని ప్రక్షాళన చేసేందుకు, ప్రజలకు పారదర్శకమైన పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో పని చేస్తున్నారు. ఏసీబీని పటిష్టవంతంగా చేసి అవినీతిపై కొరఢా ఝులిపిస్తున్నారు. ఒకవైపు అవినీతి అధికారులపై చర్యలు తీసుకుంటుంటే మరొకవైపు తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖలో తిష్ట వేసిన అవినీతి జలగలు మాత్రం తమ అవినీతి అక్రమాలను యధావిధిగా విచ్చలవిడిగా కొనసాగిస్తూ కార్పొరేట్ విద్యా వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. .ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ, పైసలు చేతికందితే చాలు కార్పొరేట్లకు వత్తాసు పలుకుతూ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు.

### వివరాల్లోకి వెళితే ..

పిడికిలి విలేఖరికి అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం ..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్పోర్ట్ పరిధిలోని స్థలంలో శాంక్టా మేరియా ఎడ్యుకేషనల్ సొసైటీ అనే సంస్థ కార్పొరేట్ పాఠశాల నిర్వహణ కొరకు అనుమతులు కోరుతూ దరఖాస్తు చేసుకుంది.వారు నిర్వహించదలచిన పాఠశాల భవనం ఒకవైపు నిర్మాణం కొనసాగుతుంది. ఆ భవనం నిర్మాణంలో ఉండగానే అత్యుత్సాహం ప్రదర్శించిన స్థానిక ఎంఈఓ ఒకటి నుంచి ఎనిమిదవ తరగతి వరకు పాఠశాల నిర్వహణ కొరకు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సైతం రెండు రోజుల్లోనే వాస్తవాలను పరిశీలించకుండా ఎంఈఓ నివేదికను పరిశీలించకుండా ఆర్జేడి కార్యాలయానికి అనుమతుల ప్రతిపాదన నిమిత్తం ఫైలును పంపించారు.వాస్తవంగా ఒక భవనం నిర్మాణంలో ఉన్నప్పుడు ప్రైవేటు పాఠశాల నిర్వహణ కొరకు జీవో ఎంఎస్ ఒకటి ,1993 చట్టం ప్రకారం అనుమతులు ఇవ్వకూడదు, కానీ స్థానిక ఎంఈఓ తప్పుడు భవన నిర్మాణ నివేదికను తప్పుడు ఇన్స్పెక్షన్ రిపోర్ట్ రూపొందించి అనుమతులను అంగీకరిస్తూ లెటర్ నెంబర్ 269 /బీ ఎల్ పి ఆర్ / 2026 తేల్ 10 -1-2026 న రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి కి అనుమతుల కోసం పంపించారు. ఇదే ఫైల్ను జిల్లా విద్యాశాఖ అధికారి అత్యంత వేగంగా లెటర్ నెంబర్ ఆర్ సి నెంబర్ 48/42/2026 తేదీ 13-1-2026 ద్వారా రీజనల్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయం అనుమతులకు సిఫారసు చేస్తూ ఫైలును పంపించారు. అతి త్వరలోనే ఈ పాఠశాలకు అనుమతులు ఇవ్వడానికి ఉన్నతాధికారులు సైతం ఫైలును సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

### నిబంధనలు ఉల్లంఘించిన వాటిపై చర్యలు నిల్

జి ఓ ఎం ఎస్ ఒకటి 1993 చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ రూపొందించిన నియమిబంధనలు ఫీజు నియంత్రణ భవన నిర్మాణ అనుమతులు, ఫైర్ సేఫ్టీ నిబంధనలు, శానిటేషన్ నిబంధనలు, ట్రాఫిక్ ఎన్ ఓ సి లేకుండా అనుమతులు కోరితే పాఠశాల విద్యాశాఖ అధికారులు వారి గుర్తింపును రద్దు చేసే అధికారం కలిగి ఉన్నారు. కానీ గత 12 ఏళ్లలో ఈ విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ పాఠశాలలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చిన, నియమ నిబంధనలు ఎక్కడ ప్రార్థించకున్నా వారిపై కనీస చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

### ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు

గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖలో ఉన్నతాధికారులు పర్యవేక్షణ పూర్తిగా కరువైపోయింది ఈ విద్యాశాఖలో అవినీతి అధికారులు ఆడింది ఆట పాడింది పాటగా మారిపోయింది .కార్పొరేట్ పాఠశాలలకు వత్తాసు పలకడం ప్రభుత్వ పాఠశాలలో పట్ల నిర్లక్ష్యం వహించడం మరి సాధారణంగా మారిపోయింది. ఇప్పటికైనా పాఠశాల విద్యాశాఖ కమిషనర్ స్థాయి, ఆర్జేడి స్థాయి అధికారుల వరకు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాల ఆగడాలను అరికట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

### ఎయిర్పోర్ట్ అథారిటీకి ఫిర్యాదు చేస్తాం...చామకూర రాజు.

భవనం నిర్మాణంలో ఉండగానే అనుమతులకు ప్రయత్నిస్తున్న శాంక్టా మేరియా కార్పొరేట్ పాఠశాల యాజమాన్యంపై సోషల్ జస్టిస్ పార్టీ ఇప్పటికే రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ హైదరాబాద్ ఆర్జేడి కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని పార్టీ అధ్యక్షులు చామకూర రాజు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో తాము పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రయోజనాల కొరకు తీసుకున్న భూములను ఫక్తు కార్పొరేట్ వ్యాపారాలకు అప్పనంగా అప్పజెప్పడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు.

### ఎనిమిది లక్షల రూపాయలా..?

కెవి గౌడ్

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వం నియంత్రణ చేపట్టడం లేదని సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ కె.వి గౌడ్ ఆరోపించారు. అతి త్వరలో ప్రారంభం కానున్న శాంక్టా మేరియా కార్పొరేట్ స్కూల్లో ఎనిమిది లక్షల రూపాయలు ఫీజులు విధించినట్లు తమకు తెలిసిందని అన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో 8 లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు నిద్రపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సదరు కార్పొరేట్ పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



పాఠశాల విద్యాశాఖ కమిషనర్. నికోలస్

# సంపాదకీయం

## పదునెక్కిన బంధం



అంతర్జాతీయంగా అవాంతరాలు ఎదురైన ప్రతి సందర్భంలోనూ మనకు అండగా నిలబడిన ఫ్రాన్స్‌తో మన అనుబంధం మరింత బలపడింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ భారత పర్యటన సందర్భంగా రక్షణ, ఆరోగ్యం, అత్యంతా ధునాతన సాంకేతికత, సంప్రదాయేతర ఇంధన వనరులు, అరుదైన ఖనిజాలు సహా పలు అంశాల్లో ఇరు దేశాలకూ లబ్ధి చేకూర్చే 21 ఒప్పందాలపై మంగళవారం సంతకాలు కావటంతోపాటు ఇప్పుడున్న ద్వైపాక్షిక బంధాన్ని ప్రత్యేక ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యానికి విస్తరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ, మెక్రాన్‌లు నిర్ణయించటం చరిత్రాత్మకం. పరస్పర గౌరవం, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ఉంటే దేశాల మధ్య స్నేహం చిగురించటం, విస్తరించటం కష్టమేమీ కాదు. కానీ చుట్టూ గడ్డు పరిస్థితులున్నా, అనిశ్చితి ఆవరించినా కూడా ఆ బంధం మరింత దృఢపడటం గొప్ప విషయం. మోదీ అన్నట్టు ఇరు దేశాల మధ్యా దశాబ్దాలుగా ఉన్న 'సరిహద్దులు లేని' చెలిమి వల్లనే ఇదంతా సాధ్యమైంది. 1988లో పోఖ్రాన్‌లో అప్పటి వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అణుపరీక్ష నిర్వహించినప్పుడు ఏం జరిగిందో అందరికీ గుర్తుంది. అప్పటికే తమ అమ్ములపొదిలో వందల సంఖ్యలో అణుబాంబులు పెట్టుకున్న అమెరికా, బ్రిటన్, చైనా తదితర దేశాలన్నీ మనపై విరుచుకుపడ్డాయి. సుద్దులు చెప్పేందుకు సిద్ధమ య్యాయి. యూరోపియన్ యూనియన్ (ఈయూ) శిఖరాగ్ర సదస్సు ఆంక్షలు విధించేందుకు సిద్ధమైంది. అప్పుడు భారత్‌ను గట్టిగా సమర్థించి, ఆంక్షలు విధించే తీర్మానాన్ని 'వీటో' చేస్తామని ఫ్రాన్స్ హెచ్చరించటంతో అది కాస్తా సద్దుమణిగింది. ఆ తర్వాత కూడా అణు రియాక్టర్ల సాంకేతికత మొదలు అధునాతన ఆయుధాలు అందించటం వరకూ ఆ దేశం మనకెంతో తోడ్పాటునందించింది. ప్రపంచ దేశాలను బతిమాలి, ఒత్తిడి తెచ్చి మూడు దశాబ్దాల క్రితం తానే తీసు కొచ్చిన ప్రపంచీకరణ విధానాలకు హఠాత్తుగా తిలోదకాలిచ్చిన అమెరికా... ఇప్పుడు ఒంటెత్తు పోకడలతో, బెదిరింపులతో, దబాయింపులతో అందరినీ పాదాక్రాంతం చేసుకోవాలని చూస్తోంది. అంతర్జాతీయ దౌత్య సంప్రదాయాలకూ, మర్యాదలకూ ఆ దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెల్లుచీటీ ఇచ్చారు. ఈ కల్లోల స్థితిలో భారత్‌ఫ్రాన్స్‌ల మధ్య ఇప్పుడు కుదిరిన ఒప్పందాలు ఏదోమేర సుస్థిరత ఏర్పడటానికి దోహద పడతాయి. వర్తమాన ప్రపంచ పరిణామాలపై ఇరు దేశాల వైఖరులూ ఒకటే. అన్ని దేశాలూ నిబంధనలకు కట్టుబడి ఉన్నప్పుడే అందరూ సమానంగా అభివృద్ధి సాధించగల మెరుగైన ప్రపంచం ఏర్పడుతుందని రెండు దేశాలూ విశ్వసిస్తాయి. ఇలాంటి సారూప్యతల కారణంగానే ప్రగాఢమైన సాన్నిహిత్యం సాధ్యమైంది. మన రక్షణ కొనుగోళ్లలో రష్యా తర్వాత ఫ్రాన్స్‌దే రెండో స్థానం. ఆ రంగంలో మనం స్వావలంబన సాధించాలనీ, విదేశాలపై ఆధారపడటం తగ్గాలనీ అందరూ కోరుకుంటున్నదే. కానీ ఈలోగా మన భద్రతకూ, రక్షణకూ విశ్వసించదగ్గ భాగస్వాములు ఎంతో అవసరం. రష్యాతోపాటు ఫ్రాన్స్ దాన్ని నెరవేర్చగలుగుతోంది. మన వైమానిక దళానికీ, నావికాదళానికీ మరిన్ని రఫేల్ యుద్ధ విమానాల కోసం మనం ఒప్పందం కుదుర్చుకోగా, వాటిలో కొన్నిటిని ఇక్కడే ఉత్పత్తి చేసేందుకు ఫ్రాన్స్ అంగీకరించింది. అలాగే ఎవరెస్టు శిఖరం కన్నా ఎత్తులో ఎగిరే ఎయిర్‌బస్ హెచ్ 125 హెలికాప్టర్ల తయారీ సైతం మొదలైంది. వాటిని ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తామని మోదీ ప్రకటించారు.ప్రపంచం తూర్పు, పడమరలుగా... ఉత్తర, దక్షిణాలుగా విడివడి ఉంది. మనం పాశ్చాత్య దేశాలుగా పిలుచుకునే వాటిలో సైతం భిన్న ధోరణులు కనబడుతున్నాయి. ఇలాంటి ప్రపంచంలో పరస్పర సహకారం, గౌరవం, ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటే ఏ రెండు పక్షాల మధ్యనైనా అవగాహన కష్టం కాదని ఇప్పుడు ఫ్రాన్స్‌తో కుదిరిన ఒప్పందాలైనా, ఇంత క్రితం బ్రిటన్, ఈయూలతో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలైనా రుజువు చేశాయి.ఎప్పటికీ ఏకధ్రువ ప్రపంచమే కొనసాగాలనీ, తమ ఆధిపత్యమే శాశ్వతంగా వర్ధిల్లాలనీ, అన్యులెవరూ ఎదగరాదనీ భావిస్తున్న అమెరికా... బహుళ ధ్రువ ప్రపంచం తన కళ్లముందే నిర్మాణమవుతున్న వైనాన్ని ఇకనైనా గ్రహించటం మంచిది.

## చెప్పులతో వెంకన్న ఫొటోలు పట్టుకోవడం క్షమించరాని పాపం

**మొదటిపేజీ తరువాయి** – "శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా, కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం క్షమించరాని పాపం. వెంకన్నతో పెట్టుకోవద్దు జగన్!" అంటూ లోకేశ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మేరకు తన విమర్శలకు ఆధారంగా నారా లోకేశ్ వీడియోను కూడా పంచుకున్నారు.

## ఎన్ని ఆఫర్లు వచ్చినా జీవన్ రెడ్డి పార్టీలోనే ఉన్నారు

**మొదటిపేజీ తరువాయి** – జగిత్యాలలో సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి రాజకీయంగా ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీలోనే కొనసాగారని, అలాంటి నాయకుడికి పార్టీలో అవమానం జరగకుండా చూడాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా టిక్కెట్లు ఇచ్చి పార్టీ ఆయనను ప్రోత్సహించిందని, కానీ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల ఆయన ఓడిపోయారని అన్నారు. కానీ ఆయన ఎప్పుడూ పార్టీ గీతను దాటలేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కూడా జీవన్ రెడ్డి పార్టీలోనే కొనసాగారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెబుతానని అన్నారు. మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి అన్యాయం జరగకూడదని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో అధిష్ఠానం చొరవ తీసుకోవాలని అన్నారు.కాగా, తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీ పదవీకాలం వచ్చే ఏప్రిల్ నెలలో ముగియనుంది. ఈ నేపథ్యంలో వచ్చే నెల 16న తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో తనకు అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరేందుకు జగ్గారెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. పార్టీకి చెందిన మరో సీనియర్ నేత వి.హనుమంతరావు కూడా తనకు అవకాశం ఇవ్వాలంటూ ఇప్పటికే అధిష్ఠానానికి లేఖ రాశారు.

## భారత్ తో సంబంధాల్లో కొత్త మలుపు

**మొదటిపేజీ తరువాయి** – ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం శుక్రవారం నుంచి భారతీయులకు అన్ని రకాల వీసాల మంజూరు సేవలను పునఃప్రారంభించింది. గత రెండు నెలలుగా పూర్తిగా నిలిచిపోయిన ఈ సేవలు ఇప్పుడు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి.బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా తారిఖ్ రెహమాన్ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల్లోనే ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో వీసా సేవలు ప్రారంభమయ్యాయి. త్వరలో ఢాకాలోని భారత రాయబార కార్యాలయంలో కూడా బంగ్లాదేశ్ నుంచి భారత్ కు వీసాలు జారీ చేసే సేవలు మళ్లీ మొదలవుతాయని బంగ్లాలోని భారత రాయబార కార్యాలయం అధికారి అనిరుద్ధ దాస్ తెలిపారు. మెడికల్, టూరిజం సహా అన్ని రకాల వీసాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో, ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ గాడిన పడే అవకాశం ఉంది.

## నాంపల్లి కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

**మొదటిపేజీ తరువాయి** – పేలబోతోందని ఈమెయిల్ ద్వారా బెదిరించారు.వెంటనే కోర్టు సిబ్బంది పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా నిమిషాల వ్యవధిలోనే వారు కోర్టు వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడున్న న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపించారు. బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు.ఈనెల 18వ తేదీ కూడా నాంపల్లి కోర్టుకు బంబు బెదిరింపులు వచ్చాయి. అదే రోజున కరీంనగర్, అనంతపురం, రాజమండ్రి కోర్టులకు కూడా బెదిరింపులు రావడం గమనార్హం. అయితే, ఆయా కోర్టుల్లో నిర్వహించిన తనిఖీల్లో బాంబుల ఆచూకీ లభించలేదు. ఇవన్నీ నకిలీ బెదిరింపులుగా పోలీసులు నిర్ధారించారు.

# దిగ్గజ సంస్థలతో 7 కీలక ఒప్పందాలు

**మొదటిపేజీ తరువాయి** – ఈ ఒప్పందాల ప్రధాన ఉద్దేశం.ఈ ఒప్పందాలు రాష్ట్రంలో ఏఐ, క్వాంటం రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు మార్గం సుగమం చేయనున్నాయి. విద్యార్థులు, యువతకు అత్యాధునిక సాంకేతికతలో శిక్షణ ఇవ్వడం, ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగాన్ని పెంచడం, తద్వారా పాలనను సులభతరం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

**ఒప్పందం – 1: యూఎన్ఐసీసీతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**

ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ (యూఎన్ఐసీసీ)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం అమరావతి క్వాంటం వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఒక ఏఐ క్వాంటం నైపుణ్య కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ఏర్పాటు కానుంది. దీనిని ఒక ఏఐ-క్వాంటం డిజిటల్ ఎంబసీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ పాల్గొన్నారు.

**ఒప్పందం – 2: ఐబీఎంతో లక్ష మందికి శిక్షణ**

ప్రపంచ టెక్ దిగ్గజం ఐబీఎంతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని లక్ష మంది యువతకు క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఐబీఎం గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం ద్వారా పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అందించనున్నారు. ఐబీఎం ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్, ఇతర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఒప్పందం – 3: నీలిట్‌తో ఏఐ, క్వాంటం యూనివర్సిటీకి ఎంవోయూ**

దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్ యూనివర్సిటీని ఏపీలో ఏర్పాటు చేసేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ (నీలిట్)తో ఒప్పందం కుదిరింది. ఈ యూనివర్సిటీకి కేంద్రం నిధులు సమకూర్చనుండగా, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించనుంది. అమరావతిని క్వాంటం కంప్యూటింగ్‌లో జాతీయ హబ్‌గా మార్చడం దీని లక్ష్యం. నీలిట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి ఒప్పందంపై సంతకం చేశారు.

**ఒప్పందం – 4: స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మాణం**

రాష్ట్ర స్థాయిలో ఐదు అంచెల స్వదేశీ ఏఐ స్టాక్‌ను నిర్మించేందుకు భారత్ జెన్-నెక్స్ జెన్-ఐబీఎంలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇది ప్రభుత్వ సంస్థలకు సేవలు అందించడంతో పాటు, 22 భారతీయ భాషలను అనుసంధానించే వేదికగా పనిచేస్తుంది.

**ఒప్పందం – 5: కాలిబో ఏఐతో నైపుణ్య బలోపేతం**

రాష్ట్రంలోని 50 ఉన్నత విద్యాసంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేందుకు కాలిబో ఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్‌బాక్స్, ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు, ఫ్యాకల్టీకి శిక్షణ ఇవ్వనున్నారు. ఏఐ ఆధారిత కరిక్యులమ్ రూపకల్పనపై కూడా ఈ ఒప్పందంలో దృష్టి సారించారు.

**ఒప్పందం – 6: వైజర్ సంస్థతో మరో నైపుణ్య కేంద్రం**

అమరావతి క్వాంటం వ్యాలీలో మరో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు వైజర్ సంస్థతో ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది చివరి నాటికి మూడున్నర లక్షల మందికి, 2027 నాటికి ఆరు లక్షల మందికి ఏఐ-క్వాంటం రంగాల్లో శిక్షణ ఇవ్వాలని వైజర్ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

**ఒప్పందం – 7: ఐఐటీ మద్రాస్‌తో ఏఐ ట్యూటర్**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ట్యూటర్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ టెక్నాలజీకి చిరునామాగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# 'ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం

**మొదటిపేజీ తరువాయి** – ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందన్నారు. ఏఐ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయులు ఎక్కువగా సోషల్ మీడియాను వాడతారని ఆయన వివరించారు. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్న ఆయన దానికి హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని వివరించారు. ఏఐలో స్టార్టప్‌లను భారత్ ప్రోత్సహించాలని కోరారు. జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని ప్రధానిని కోరారు. ఏఐ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎం అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ వచ్చి ఏఐ రంగంలో పెట్టుబడి పెట్టాలని టెక్నాలజీ దిగ్గజాలను పిలుపునిచ్చారు.'ఏఐ రంగంలో



భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. గ్రీన్ ఎనర్జీ, డేటా స్టోరేజ్, అప్లికేషన్స్‌లో మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉంది. కేంద్ర రాష్ట్రాల్లో ఏఐ అభివృద్ధిని పర్యవేక్షించేందుకు వార్‌రూంను ఏర్పాటు చేయాలి. ఆ రంగంలో మరింత వృద్ధిని సాధించేందుకు వార్‌రూం ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌లో ఏఐ వార్ రూం ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఏఐ రంగంలో అగ్రగామిగా ఉండేందుకు జీపీయూ, చిప్స్‌ల తయారీ యూనిట్లను ఏర్పాటు చేయాలి. ఏఐ వల్ల ఉద్యోగాల కోత ప్రభావాన్ని అంచనా వేసేందుకు ఓ వ్యవస్థ ఉండాల్సిన అవసరం ఉందన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

# అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుంది

**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు.ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్గె బ్రెండేతో కలిసి ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు.పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న



పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

# ఏఐ సమ్మిట్ వద్ద కాంగ్రెస్ నిరసన

**మొదటిపేజీ తరువాయి** – ఈ ఘటనపై తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దర్శకత్వంలోనే ఈ నిరసన జరిగిందని, ఇది ఆయన చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని వారు మండిపడ్డారు.ఈ ఘటనపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "భారత్ ఏఐ సదస్సు ద్వారా స్పష్టమైన, గణనీయమైన ఫలితాలను అందుకుంటున్న తరుణంలో, రాహుల్ గాంధీ చౌకబారు రాజకీయాలు, హేయమైన చర్యలు, సిగ్గుమాలిన ప్రవర్తనను తీవ్రంగా ఖండించాలి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, పోకిరీల్లా చొక్కాలు లేకుండా తిరుగుతూ సదస్సుకు అంతరాయం కలిగించారు. ఇది మన యువతలోని స్ఫూర్తిని, పారిశ్రామిక స్ఫూర్తిని దారుణంగా అవమానించడమే. యువతను ప్రోత్సహించాల్సింది పోయి, రాహుల్ గాంధీ వారిలో నిరాశ,




నిస్పృహలను నింపుతున్నారు" అని కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ ఏ చర్యలోనూ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వలేదని, ప్రతి వేదికనూ దేశ పురోగతిని కించపరిచేందుకే వాడుకుంటున్నారని ఆరోపించారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. "కాంగ్రెస్‌కు పూర్తిగా పిచ్చి పట్టింది. సిగ్గులేని ద్వంద్వ క్రీడ ఇది. ఏఐ సదస్సులో రాహుల్ గాంధీ దర్శకత్వంలో కాంగ్రెస్ గందరగోళం సృష్టిస్తూ చొక్కాలు విప్పి నిరసనల పేరుతో చౌకబారు నాటకాలు ఆడుతోంది" అని ఆయన మండిపడ్డారు. అదే సమయంలో, సదస్సు వేదిక లోపల అదే కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రపంచంలోని మేధావులను ఒకేచోటకు చేర్చినందుకు ప్రధాని మోదీని అభినందిస్తున్నారని బండి సంజయ్ గుర్తుచేశారు. "ఒకే పార్టీ, రెండు ముఖాలు, సున్నా గౌరవం. ఇది ప్రతిపక్షం తీరు కాదు, దేశాన్ని అవమానించడమే. ఇది రాజకీయ స్కిజోఫ్రెనియా. ప్రపంచ వేదికపై మువ్వన్నెల జెండా రెపరెపలాడుతున్నప్పుడు, గేటు వద్ద ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేయకూడదు. ఎల్లప్పుడూ దేశానికే ప్రథమ ప్రాధాన్యత" అని బండి సంజయ్ తన పోస్టులో పేర్కొన్నారు.ప్రధాని మోదీకి, ప్రతిపాదిత భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా ఈ నిరసన నిర్వహించారు. ఈ ఒప్పందం దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా ఉందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రులు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి.

# టోల్ ప్లాజాల్లో నగదు చెల్లింపులు బంద్




**మొదటిపేజీ తరువాయి** – ఉంటుంది. ఈ మేరకు రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ సంకేతాలు ఇచ్చింది.ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, టోలింగ్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా మార్చడమే ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ఫాస్టాగ్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 98 శాతానికి పైగా వాహనదారులు ఫాస్టాగ్ ద్వారానే టోల్ చెల్లిస్తున్నారు. ఈ విజయమే నగదు రహిత విధానం వైపు అడుగులు వేయడానికి ప్రభుత్వానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఫాస్టాగ్‌తో పాటు, దేశంలోని అన్ని టోల్ ప్లాజాల్లో యూపీఐ ద్వారా చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇది ప్రయాణికులకు తక్షణ చెల్లింపునకు మరో మార్గాన్ని అందిస్తోంది.ప్రస్తుతం, వాహనం విండ్‌స్క్రీన్‌పై అతికించిన ఫాస్టాగ్ స్టిక్కర్ ద్వారా టోల్ ప్లాజా వద్ద ఆగకుండానే రుసుము ఆటోమేటిక్‌గా ఖాతా నుంచి కట్ అవుతోంది. ఈ విధానం దేశంలోని అన్ని జాతీయ రహదారులతో పాటు, 100కి పైగా రాష్ట్ర రహదారుల టోల్ ప్లాజాల్లో విజయవంతంగా అమలవుతోంది. ఇప్పటికే ప్రభుత్వం డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఫంక్షనల్ ఫాస్టాగ్ ఉండి కూడా నగదు చెల్లిస్తే రెట్టింపు రుసుము, యూపీఐ ద్వారా చెల్లిస్తే 1.25 రెట్లు రుసుము వసూలు చేస్తున్నారు.తాజా ప్రతిపాదన అమలైతే, టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ, ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గుతాయి. ప్రయాణికులకు విలువైన సమయం ఆదా అవుతుంది. టోల్ ఆపరేటర్లకు నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు, టోల్ వసూళ్లలో ఆడిట్ నియంత్రణ మరింత సులభతరం అవుతుంది. నగదుపై ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించి, టోలింగ్ వ్యవస్థను 100 శాతం డిజిటలైజ్ చేయడమే లక్ష్యమని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తెలిపింది. ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర పడితే, 2026 ఏప్రిల్ నుంచి జాతీయ రహదారులపై ప్రయాణం పూర్తిగా క్యాష్‌లెస్ అనుభవంగా మారనుంది.

Since 2004
# పిడికిలి
The Peoples Paper

శనివారం 21 - 02 - 2026

# అమీన్పూర్‌లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేత

## సబ్ స్టేషన్ నిర్వహణ పనుల నేపథ్యంలో రెండు విడతల్లో అంతరాయం



**అమీన్పూర్, ఫిబ్రవరి 20(పిడికిలి):** సమ్మర్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా సబ్ స్టేషన్ నిర్వహణ పనులు చేపట్టనున్నందున నేడు అమీన్పూర్ పరిధిలోని పలు కాలనీలకు నిర్ణీత సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అమీన్పూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 11 కెవి అమీన్పూర్ ఫీడర్ కేజీఆర్ కాలనీ, సాయి విల్లాస్, గ్రీన్ విల్లాస్, ఆర్.ఆర్ హోమ్స్, యం.ఎస్ హోమ్స్, అమీన్పూర్ గ్రామం, ఆబోడు అపార్ట్మెంట్స్, సూర్య గ్లోబల్ స్కూల్, భరత్ నగర్ కాలనీ, ఓడిఎఫ్ కాలనీ ఫేజ్-1, ఫేజ్-2, హెచ్‌పి పెట్రోల్ బంక్ వెనుక ప్రాంతం, కేజీఆర్ చౌరస్తా, అవంతిక వెనుక వైపు, బంధం కొమ్ము గ్రామం, మైత్రి వ్యాలీ, శుభం ఇన్‌ఫ్రా, ఎం.ఎస్ హోమ్స్, టీచర్స్ కాలనీ, పద్మావతి హోమ్స్, సత్యకృప, శ్రీనివాస్ హోమ్స్, రావు ఎన్‌క్లేవ్, త్రిపుర ఎన్‌క్లేవ్, మోడి బిల్డర్స్, లింగమయ్య కాలనీ, ఎన్‌ఎస్‌ఎల్ కాలనీ, భావానీపురం, శ్రీదాం, సబ్ స్టేషన్ వెనుక ప్రాంతం, కృష్ణ బృందావని టీచర్స్ కాలనీ, మారుతి హిల్స్, హిల్ టాప్ హిల్స్, పోలీస్ అకాడమీ, సురక్ష హ్యాబిటేట్, ఎన్‌టీఆర్ కాలనీ, సాయిరాం నగర్ ఫేజ్-1, ఫేజ్-2, లక్ష్మీనివాస్ ఏరియా, శాంతన్ గ్రీన్ పార్క్, నరేంద్రరావు కాలనీ, నవ్య లేక్, సహస్రనామ బీహెచ్‌ఈఎల్, గ్రీన్ ఫీల్డ్, సాయి అంబికా ఫేజ్-2 ప్రాంతాలు ఉన్నాయి. అదేవిధంగా 33/11 కెవి చక్రపురి కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కెవి లాలాబాయి కాలనీ ఫీడర్‌కు చెందిన లాలాబాయి కాలనీ, శాంతి శ్రీనగర్, సాయి అంబికా ఫేజ్, దుర్గా హోమ్, సీత లేఅవుట్, నరేంద్రరావు కాలనీ, నవ్య లేక్, సహస్రనామ బీహెచ్‌ఈఎల్, గ్రీన్ ఫీల్డ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత కాలనీల ప్రజలు ముందస్తుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని అమీన్పూర్ సెక్షన్ ఏఏఈ ఆర్. వెంకట్ రామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ కు సన్మానం చేసిన గరుడసేన యూత్

## 14వ వార్డు బాబా నగర్ కాలనీ గరుడసేన యూత్



**అందోల్ జోగిపేట్ ఫిబ్రవరి 20 ( పిడికిలి ప్రతినిధి ) :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ జోగిపేట పట్టణంలో 14 వ వార్డు బాబా నగర్ కాలనీ (గరుడ సేన) యూత్ సభ్యులు మున్సిపల్ ఎలక్షన్లో 15వ వార్డు నుంచి గెలిచినటువంటి కౌన్సిలర్ అభ్యర్థి ఆకుల సత్యనారాయణ ( చిట్టిబాబు )కు దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మున్సిపల్ వైస్ చెర్మెన్ గా ఎన్నికైన సందర్భంగా గరుడ సేన యూత్ సభ్యులు సన్మానించడం జరిగింది. వైస్ చైర్మన్ సత్యనారాయణ (చిట్టిబాబు) మాట్లాడుతూ మీలాంటి యూత్ సభ్యులు ప్రతి వాడలో ప్రతి ఊరిలో ప్రతి పట్టణంలో తయారు కావాలని, అలాగే మీలాంటి యూత్ పార్టీ లో కార్యకర్తగా లీడర్ గా పేరు సంపాదించాలని మంచి చెడు విషయంలో ప్రతి మనిషి కష్ట సుఖలాల్లో పలుపంచుకుంటూ సంఘ సేవలు చేసుకుంటూ ముందుకు సాగాలని యూత్ సభ్యులకు తెలియజేశారు. అలాగే అన్ని విషయాల్లో నేను మీకు అండగా ఉంటానని భరోసానిస్తూ యూత్ సభ్యులకు ప్రతి విషయంలో తోడుగా ఉంటానని ధీమా వ్యక్తం చేశారు.

# గుంటూరు,రోడ్డు ప్రమాదంలో సారపాక బీటెక్,విద్యార్థి నాగ వెంకటరెడ్డి, దుర్మరణం

**తెలంగాణ :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పట్టణానికి చెందిన,నిరుపేద కుటుంబంలో జన్మించి మొదటి నుండి ప్రభుత్వ విద్యనే అభ్యసిస్తూ 10 ఇంటర్ తో పాటు ఎంసెట్లో పదివేల ర్యాంకు సాధించి ఉన్నత చదువు కోసం గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న చిట్టి నాగ వెంకట్ రెడ్డి మరణంతో సారపాకలో విషాదఛాయలు, అలు ముకున్నాయి. బూర్గంపాడు మండలం సారపాక కు చెందిన చిట్టి పుల్లారెడ్డి, సరిత, దంపతుల ప్రధమ కుమారుడైన నాగ వెంకటరెడ్డి, గురువారం సాయంత్రం గుంటూరు హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న చిట్టి పుల్లారెడ్డి ప్రధమ కుమారుడు నాగ వెంకటరెడ్డి మొదటి నుండి చదువులో ప్రతిభను కనబరుస్తూ 10 ఇంటర్ ఫలితాలతో పాటు ఎంసెట్ లోను పదివేల ర్యాంకును సాధించి ప్రభుత్వ కోటాకింద బీటెక్ లో ఉచిత సీటును సాధించారు. కళాశాల అంతర్గత పరీక్ష ముగిసిన అనంతరం గురువారం సాయంత్రం విజయవాడకు చెందిన తన స్నేహితుడు తన ఇంటికి వెళ్దాం అన్నా అభ్యర్థన మేరకు స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో గుంటూరు హైవేపై ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొని ద్విచక్ర వాహనంపై నుండి ఇద్దరు క్రింద పడిపోగా వెనక నుండి వేగంగా వస్తున్న కంటైనర్ లారీ నాగ వెంకట్ రెడ్డి తలభాగం నుండి వెళ్లగా తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు తన స్నేహితుడు సైతం తీవ్ర గాయాలు కాగా అతని పరిస్థితి కూడా విషమంగా ఉందని వైద్యులు తెలియజేశారు. ఉన్నత చదువు కోసం రాష్ట్రం దాటి వెళ్లిన నాగ వెంకట్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో తిరిగిరాని లోకానికి వెళ్లిపోవడంతో సారపాకలో విషాదఛాయలు అలుముకున్నాయి. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నాగ వెంకట్ రెడ్డి మృతదేహానికి పంచనామా నిర్వహించిన అనంతరం శుక్రవారం తన స్వగ్రామమైన సారపాక,కు తీసుకువచ్చారు.విద్యలో ముందు ఉంటూ క్రమశిక్షణ కలిగిన నాగ వెంకటరెడ్డి మృతదేహాన్ని సందర్శించిన పలువురు కన్నీళ్ళతో నివాళులు అర్పించారు. భవిష్యత్తుపై ఎన్నో



ఆశలు పెట్టుకున్న నాగ వెంక రెడ్డి అకస్మాత మృతి తో అతని తల్లితండ్రులు కన్నీరు మునీరుగా తిలపించడం ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన అనంతారం గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్



**గుమ్మడి దల, ఫిబ్రవరి 20(పిడికిలి)** :గుమ్మడిదల మండలంలోని అనంతారం గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ పాఠశాలల వద్ద విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ పనులకు ప్రభుత్వ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు అయ్యాయని వెల్లడించారు. అదేవిధంగా గ్రామ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ దశలవారీగా పనులు చేపడుతున్నామని తెలిపారు. సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డితో కలిసి ఈ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, ఈవో సురేష్, వార్డు సభ్యులు సాయి రెడ్డి, రాములు, మంగ, పావని, అశ్విని, నాయకులు చిమ్ముల నరేందర్ రెడ్డి, హుస్సేన్, టి.రాజు, సత్యనారాయి

# చర్ల మండలం,తహశీల్దార్ అధికారుల తిరు బాగోలేదు,జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

**న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి, ముసలి సతీష్**

**తెలంగాణ :** చర్ల మండలంలోని, తెగడ గ్రామపంచాయతీ అంజనాపురం గ్రామంలో పక్షవాతంతో మెంతుల రమణ దివ్యంగురాలు వృద్ధురాలు గత 60, సంవత్సరల నుండి అంజనాపురంలో నివాసం ఉంటుంది. ఆమెకు వివాహం జరగలేదు, అన్న తమ్ముడు అక్క చెల్లెలు తల్లిదండ్రులు ఎవరూ లేనీ అభాగ్యురాలు ఒంటరి మహిళ, పది నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం కొత్త తెల్ల రేషన్ కార్డులు ఇస్తాం పాత రేషన్ కార్డులో మీ పేరు డిలేట్ చేయించి మీ సేవలో కొత్త రేషన్ కార్డుకు ఆన్లైన్ చేయించుకోండి అని తెలియజేస్తే చర్ల మీ సేవలో ఆన్లైన్ చేయించింది. కానీ రెవెన్యూ అధికారుల దగ్గర 10 నెలల నుండి పెండింగ్ లో ఉంది. రెవిన్యూ అధికారుల పనితీరు బాగోలేదు,తహసిల్దార్ కార్యాలయం, అధికారుల, నిర్లక్ష్యం కారణంగా ఒక దివ్యంగురాలు 10నెలల నుండి బియ్యం రాక ఇంటిటికి తిరిగి బిక్షం అడుక్కుటుందనీ అదే రెవిన్యూ అధికారులు రేషన్ కార్డు పెండింగ్ లో లేకుండా పని చేసి ఉంటే ఆమె ఇంటిటికి తిరిగి అడుక్కోవలసిన అవసరం లేదు కదా దీనికి కారణం రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యమేననీ చర్ల రెవిన్యూ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోని ఇటువంటి పొరపాటులు భవిష్యత్ లో జరగకుండా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు.ఈ సందర్భంగా ముసలి సతీష్ చర్ల తాసిల్దార్ శ్రీనివాసుతో మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డు వచ్చేంతవరకు తెగడ పంచాయతీలో ఉన్న గిరిజన స్టోర్ లో మెంతుల రమణకు కొంతకాలం బియ్యం వచ్చే విధంగ సేల్స్ మెన్ తో మాట్లాడి బియ్యం ఇప్పించండి. అని అడగగా అది నా పరిధి కాదు అని తహసిల్దార్ తెలిపారు, ఆయన, మాట్లాడటం ఇది చాలా దుర్మార్గమైన పరిస్థితి 100 ఎకరాలు ఉన్న భూస్వాములకూ చర్ల మండలంలో రెవెన్యూ అధికారులు తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారు అగ్రవర్ణకులస్థుకు అంతస్తులు ఉన్నవారికి ట్రాక్టర్లు, మరియు, కార్లు బంగ్లాలు ఉన్నవారికి, కూడా తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారని కానీ నిరుపేద కుటుంబాలకు దివ్యాంగులకు తెల్ల రేషన్ కార్డులు పెండింగ్ లో పెడుతున్నారని బియ్యం రాక దివ్యాంగులు ఇంటింటికి తిరిగి భిక్షాటన చేసుకుంటుందని, దీని కారణం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమేనని మానవతా దృక్పథంతో ఆలోచించి జిల్లా కలెక్టర్, మరియు, ఉన్నతాధికారులు, స్పందించి చర్ల రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకొని చర్ల మండలంలో ఉన్న బడుగుబలహీన వర్గాలకు నిరుపేదలకు అన్యాయం జరకుండా రోజులు తరబడి ఆఫీస్ చుట్టూ తిరకుండ న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తెల్ల రేషన్ కార్డులు ప్రతి పేదవాడికి తిండి దొరికే విధంగా చూడాలని సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం లేని ఎడల చర్ల తాసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తాం అని హెచ్చరించారు.

# స్వయం ఉపాధికి నాంది సాయి అంబికా కాలనీలో టీ కొట్టు ప్రారంభం






**అమీన్ పూర్, ఫిబ్రవరి 20 (పిడికిలి) :**అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సాయి అంబికా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాజన్న టీ కొట్టు'ను శుక్రవారం పటాన్చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని, చిన్న స్థాయి వ్యాపారాలు ఆర్థికంగా ఎదగడానికి మంచి అవకాశమని తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, తుమ్మల ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి, టీ కొట్టు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఝాన్సీరెడ్డి







**తెలంగాణ :** దేవరుప్పుల మండలం,కామారెడ్డి గూడెం గ్రామంలోని మహ్మద్ అబ్బాస్ అలీ మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి.అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చింత పూర్ణచందర్ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటానికి పూలుచల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఓడపెల్లి యాకయ్య గత వారం మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధర్మాపురం పడమటి తండా జాటోత్ దన్ సింగ్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు జాటోత్ శ్యామ కుటుంబ సభ్యులను పరామర్శించారు అదేవిధంగా వీరి కుటుంబాలకు మనోధైర్యం నింపుతూ కాంగ్రెస్ పార్టీ మరియు నేను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మీ కుటుంబాలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాల ద్వారా గాని మా ద్వారా గాని మీకు ఎల్లవేళలా మా సహకారం ఉంటుందని తెలిపారు వారి వెంట మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల సురేష్ బాబు,జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి,మండల ఎస్సి,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు,మహ్మద్ గులాం రసూల్ రామచంద్రనాయక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ లొడంగి అశోక్,మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ మహ్మద్ జాకిర్,గ్రామ ఉపసర్పంచ్ పులిపంపుల భాస్కర్,వార్డు సభ్యులు హరీష్, అశోక్,మండల నాయకులు బోనగిరి యాకస్వామి,ఓడపెల్లి రవి, దుద్దుల పరుశరాములు, దౌపాటి నర్సయ్య రెడ్డిరాజుల రమేష్ జక్కుల గంగరాజు,,దావెర అనిల్, దౌపాటి రవి,దుద్దుల సత్తయ్య,మహ్మద్ షబ్బీర్, రామచంద్రు, నర్సిరెడ్డి, సురేష్, నిఖిల్, ఉపేందర్, యాకన్న, యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో బీఆర్‌ఎస్ విజయోత్సాహం విజేతల సత్కారం

## మాజీ మంత్రి హరీశ్ రావు సాన్నిధ్యంలో ఐదు మున్సిపాలిటీల ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం





**పటాన్ చెరు,ఫిబ్రవరి 20 (పిడికిలి)** : పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం నిర్వహించారు. రామచంద్రాపురంలోని బీఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయం పార్టీపై ప్రజలకున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రజాప్రతినిధులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ విజయానికి కృషి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించిన మున్సిపాలిటీ ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం, ఇస్నాపూర్, జిన్నారం మున్సిపాలిటీలకు చెందిన ఇన్‌చార్జ్‌లు, చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ మున్సిపాలిటీల ఇన్‌చార్జ్‌లుగా గోసుల శ్రీనివాస్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, పట్నం మాణిక్యం, గోవర్ధన్ రెడ్డి, తోంట అంజయ్య యాదవ్, శంభిపూర్ రాజు, బాలు రెడ్డి, కాటా రాజు, ఎర్రోళ్ల శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, సోమి రెడ్డి, కుమార్ గౌడ్, విష్ణువర్ధన్, పృథ్వీ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, సంపత్, పాల సాయిరాం, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గుమ్మడిదల మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# మేడిగడ్డ తండాలో వేడుకగా విగ్రహ ప్రతిష్ఠాపన

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ ధర్మి లాస్కర్ నాయక్

**తెలంగాణ :** మండల పరిధిలోని మేడిగడ్డ తండాలో ఆధ్యాత్మిక సంబరాలు అంబరాన్నంటాయి. సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు పోరాదేవి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి విచ్చేశారు. ఘన స్వాగతం: గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి సర్పంచ్ ధర్మి లాస్కర్ నాయక్ఆగి ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్ పుష్పగుచ్ఛాలు అందజేసి,శాలువకప్పి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**అభివృద్ధికి నా సహకారం ఉంటుంది: ఎమ్మెల్యే**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు శాంతి సౌభాగ్యాలకు చిహ్నాలని, సేవాలాల్



మహారాజ్ బోధనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. తండా అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాత మాజీ సర్పంచ్ కిషన్ నాయక్,వార్డు సభ్యులు సంతోష్, శ్రీకాంత్,శంకర్ గ్రామ పెద్దలు పెంట్య నాయక్, పద్మ నాయక్, జగన్(బావోజీ) వెంకట్య, కిషన్, రమ్య, రెడ్యా, తార్య, లచ్చు, తుల్చా, రవి,హీరీ, జీవన్,దేవులా,



వాల్య,పాండు,శ్రీనివాస్ మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Since 2004
పిడికిలి
The Peoples Paper

శనివారం 21 - 02 - 2026

# ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్

**ఆన్‌లైన్‌లో యూరియా ఎక్కడ బుక్ చేయాలి ఎలా చేయాలో మీకు తెలుసా?**

**యూరియా సమస్య తీర్చేందుకు ఫర్టిలైజర్ యాప్ తెచ్చిన ప్రభుత్వం**

**యాప్‌లో బుక్ చేసుకుంటే 2 రోజుల్లోనే రానున్న యూరియా**

**ఆన్‌లైన్ ద్వారా సులభంగా బుక్ చేసుకునే అవకాశం**



గత ఖరీఫ్ సీజన్‌లో యూరియా కోసం తెలంగాణ రైతాంగం అష్టకష్టాలు పడింది. ప్రతి రోజూ వార్తా పత్రికల్లో యూరియాపైనా కథనాలే. యూరియా గోదాముల వద్ద గొడవలు, రైతులపై పోలీసుల కఠిన వైఖరి వంటి వాటిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. రబీ సీజన్ అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ శాఖ ముందు జాగ్రత్త వహించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు సులువుగా ఉండేలా ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను తీసుకువచ్చింది. దీని ద్వారా రైతులు సులభంగా యూరియాను బుక్ చేసుకోవచ్చు.బుకింగ్ ప్రాసెస్‌ను ఇలా తెలుసుకోండి : ముందుగా గూగుల్ ప్లే స్టోర్‌లో Fertilizer<, Fertilizer Booking App అని ఎంటర్ చేయాలి. యాప్‌ను ఓపెన్ చేసిన తర్వాత రైతులు తమ పూర్తి వివరాలతో ముందుగా లాగిన్ కావాలి. భూమి ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నంబర్, భూమిలేని లేదా కౌలు రైతులు తమ ఆధార్ నంబర్‌ను ఉపయోగించి నమోదు కావాలి. వివరాలు నమోదు చేసిన వెంటనే రైతు మొబైల్ ఫోన్‌కు ఓటీపీ(వన్ టైమ్ పాస్‌వర్డ్) వస్తుంది. తర్వాత సీజన్ ఏదో ఎంపిక చెయ్యాలి. అంటే ఖరీఫ్, రబీలలో ఇప్పుడు యాసంగి అంటే రబీ సీజన్ అని తెలుసుకుని ఎంచుకోవాలి. తర్వాత జిల్లా, పంట వివరాలు ఎంచుకోవాలి. ఆ ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ పద్ధతి సులభంగా ఉండటంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన అవసరం లేదు.

**ఆన్‌లైన్‌లో చెల్లింపులు లేవు :** అనంతరం సమీప డీలర్ల దగ్గర ఎంత స్టాక్ ఉందో మీకు స్క్రీన్‌పైన కనిపిస్తుంది. మీ అర్హత ఆధారంగా యూరియా బస్తాల సంఖ్య ఎంటర్ చేసి బుకింగ్ చేసుకోవచ్చు. తర్వాత బుకింగ్ ఐడీ నంబర్ వస్తుంది. బుకింగ్ తర్వాత 24 నుంచి 48 గంటల్లో డీలర్ దగ్గరకు వెళ్లి యూరియా బ్యాగులు తీసుకోండి. లేటైతే బుకింగ్ క్యాన్సిల్ అయ్యే అవకాశం కూడా ఉంది. డబ్బులు ఎలా చెల్లించాలనే సందేహం ఉండోచ్చు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో మాత్రం చెల్లింపు లేదు. డీలర్ దగ్గరకు వెళ్లినప్పుడు క్యాష్ లేదా యూపీఐతో చెల్లించండి. సబ్సిడీ ధరకే యూరియా పొందండి.

**భూమి ఉన్న సదరు జిల్లాలోనే బుకింగ్ :** ఈ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలనుకునే రైతులు తప్పనిసరిగా తమ సాగు భూమి ఉన్న జిల్లా నుంచే బుకింగ్ చేయాలి. ఒకసారి యూరియాను పొందిన రైతుకు మరోసారి బుకింగ్ చేసుకునే అవకాశం మళ్లీ 15 రోజుల తర్వాతే లభిస్తుంది. బుక్ చేసుకున్న అనంతరం 48 గంటల్లోపు యూరియా బస్తాలను తీసుకోవాలి. నిర్ణీత సమయంలో తీసుకోకపోతే ఆ రైతు పేరు యూరియా లబ్ధిదారుల జాబితా నుంచి తొలగిస్తారు. అప్పుడు మళ్లీ కొత్తగా బుకింగ్ చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది.

**సాయం చేయడానికి ఏఈఓలు :** కొంతమంది రైతులు అనివార్య కారణాల వల్ల తమ ఫోన్ నంబర్ మారిన సందర్భా ల్లో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. అలాంటి వారు తమ కొత్త మొబైల్ నంబర్‌తో సమీప ఏఈఓలు వద్దకు వెళ్లి వివరాలను మార్చుకుంటే సరిపోతుంది. గ్రామాల్లో ఏఈఓలు ఇప్పటికే ఇంటింటికి వెళ్లి రైతులకు బుకింగ్ యాప్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. దీంతో రైతులు టెక్నాలజీని సులభంగా వినియోగించే అవకాశం ఉంది. అయితే ఇక్కడ ఒక సమస్య ఉత్పన్నమవుతోంది. స్మార్ట్ ఫోన్లు లేని వారికి పెద్ద చిక్కు వచ్చి పడుతుంది. ఈ యూరియా విషయంలో మాత్రం రైతులకు చాలా ఇబ్బందులు వచ్చాయి.

# కోచింగ్ సెంటర్ ఉన్న బిల్డింగ్‌లో భారీ అగ్నిప్రమాదం


**సకాలంలో గుర్తించడంతో తప్పిన పెనుముప్పు**

**హైదరాబాద్ మైత్రీవనం చౌరస్తాలోని ఓ బిల్డింగ్‌లో భారీ అగ్నిప్రమాదం**

**తక్షణం గుర్తించడంతో తప్పిన పెను ప్రమాదం**

**గ్రౌండ్ ఫ్లోర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఏర్పడిన మంటలు**

**సకాలంలో నియంత్రిండంతో తప్పన ముప్పు**




హైదరాబాద్ అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలోని ఓ బిల్డింగ్‌లో భారీ అగ్నిప్రమాదాన్ని సకాలంలో గుర్తించడంతో పెను ముప్పు తప్పింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఏర్పడిన మంటలను అక్కడితోనే నియంత్రించగలగడంతో పొగలు మాత్రమే వ్యాపించాయి. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు, స్థానికులు అంతా ఊపిరిపీల్చుకున్నారు.

**షార్ట్ సర్క్యూట్ కారణంగా :** హైదరాబాద్ మహానగరంలో అత్యధిక జనసాంద్రత ఉండే మైత్రీవనం చౌరస్తాలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అయితే దీనిని సకాలంలో గుర్తించడంతో భారీ ముప్పు తప్పింది. ఆదిత్య ఎన్‌క్లేవ్ బిల్డింగ్ అన్నపూర్ణ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్యానెల్ బోర్డులో ఉదయం షార్ట్ సర్క్యూట్ అయ్యింది. పక్కనే ఉన్న షాప్ యజమానులు మంటలను నియంత్రించేందుకు ప్రయత్నించారు. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుంది. దీంతో మంటలు వ్యాపించకుండా అక్కడికే నియంత్రించగలిగారు.

**భయాందోళనకు గురైన విద్యార్థులు :** దట్టమైన పొగ మొదటి, రెండో అంతస్తులకు వ్యాపించడంతో కోచింగ్ సెంటర్‌లోని విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హుటాహుటీన వారందరినీ స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సురక్షితంగా కిందకు దింపారు. సుమారు 60 మంది వరకు కిందకు దింపామని అధికారులు వెల్లడించారు.

**కిటికీల నుంచి దూకి :** ఉదయం 11 గంటల సమయంలో తమకు సమాచారం అందిందని అగ్నిమాపక అధికారి తెలిపారు. తక్షణమే 3 అగ్నిమాపక కేంద్రాల నుంచి సిబ్బందితో చేరుకున్నామని వెల్లడించారు. ఆ సమయంలో గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే మంటలు ఉండేవని చెప్పుకొచ్చారు. కేబుల్ డక్‌లో షార్ట్‌సర్క్యూట్ అయిందని తెలిపారు. పైకి పొగలు వచ్చాయని చెప్పారు. ఈ నేపథ్యంలో లోపల ఉన్న కొందరు భయపడి కిటికీల నుంచి బయటకు వచ్చారని ఆయన అన్నారు. అందరినీ సేఫ్‌గా బయటకు తీసుకువచ్చామని పేర్కొన్నారు. షార్ట్ సర్క్యూట్ నేపథ్యంలో అగ్నిప్రమాదం జరిగే అవకాశం ఇంకా ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో ఎవరినీ లోపలికి వెళ్లకుండా చర్యలు తీసుకున్నామన్నారు. క్లియరెన్స్ వచ్చేవరకు లోపలికి ఎవరినీ అనుమతించమని చెప్పారు."ఉదయం 11 గంటల సమయంలో సమాచారం అందింది. తక్షణమే 3 అగ్నిమాపక కేంద్రాల నుంచి సిబ్బందితో చేరుకున్నాం. ఆ సమయంలో గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే మంటలు ఉండేవి. కేబుల్ డక్‌లో షార్ట్‌సర్క్యూట్ అయింది. పైకి పొగలు వచ్చాయి. దీంతో లోపల ఉన్న కొందరు భయపడి కిటికీల నుంచి బయటకు వచ్చారు. అందరినీ సేఫ్‌గా బయటకు తీసుకువచ్చాం. షార్ట్ సర్క్యూట్ నేపథ్యంలో అగ్నిప్రమాదం జరిగే అవకాశం ఇంకా ఉంది. ఈ నేపథ్యంలో ఎవరినీ లోపలికి రానివ్వకుండా చర్యలు తీసుకున్నాం. క్లియరెన్స్ వచ్చేవరకు ఎవరినీ లోపలికి అనుమతించం." - అగ్నిమాపక అధికారిఅగ్నిమాపక సిబ్బంది, స్థానికులు, పోలీసులు అంతా సకాలంలో స్పందించడం వల్ల ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. భవనంలో మధ్యాహ్నం వరకు విద్యుత్ నిలిపేసి అనంతరం పునరుద్ధరిస్తామన్నారు.

**అధికారుల తనిఖీలో లోపాల కారణంగా :** అగ్నిప్రమాదం గురించి తెలుసుకున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలను పరిశీలించారు. నగరంలో అగ్నిప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని అధికారుల తనిఖీలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తలసాని ఆరోపించారు. దీనికి తగిన జాగ్రత్తలు, ప్రణాళికలు రచించడం లేదని ప్రభుత్వాన్ని విమర్శించారు.

# చేతిని మరచిపోయిన పోలీసులు

**స్నేహలత జీవితం చీకటిమయం**

**తల్లికి ఒంట్లో బాగోలేదని తెలియడంతో**

**బుధవారం రాత్రి హడావుడిగా**

**అనంతపురం బయల్దేరిన స్నేహలత**

**తెగిపడిన చేతిని రెండు గంటల్లో తెస్తే**

**తిరిగి అతికించవచ్చని వైద్యులు చెప్పినా**




అమ్మకు ఆరోగ్యం బాగా లేదని సమాచారం తెలిసింది. అంతే ఆమె హడావుడిగా అమ్మ దగ్గరకు బయల్దేరింది. కానీ అదే ఆమె జీవితాన్ని చీకటి మయం చేస్తుందని ఊహించలేకపోయింది. తాను ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురవడంతో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో ఆమె ఆశలన్నీ ఆవిరి అయిపోయాయి. తన మీదే ఆధారపడిన కుటుంబానికి కష్టాలు మొదలయ్యాయి. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని ఆస్పత్రికి పంపించారు. కానీ ఇంకా కాస్త దయగా ఆలోచించి ఉంటే ఆమె జీవితాంతం బాధ పడాల్సిన దుస్థితి నుంచి బయటపడేది.తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం ఇటిక్యాలపాడు దగ్గర బస్సు బోల్తాపడిన ఘటనలో తీవ్ర గాయాలపాలై ఎడమ చేయి మణికట్టు వరకు తెగిపోయిన స్నేహలత (23)ను తెలంగాణ పోలీసులు హుటాహుటిన కర్నూలు పంపారు. అయితే తెగిపడిన అరచేయి భాగాన్ని పంపడం మరిచిపోయారు. కర్నూలు వచ్చిన తరువాత వైద్యులు తెగిపడిన చేతిని రెండు గంటల్లో తెస్తే తిరిగి అతికించవచ్చని చెప్పినా పట్టించుకునేవారే కరవయ్యారు. అరచేతిని సకాలంలో తేలేకపోవడంతో ఆమె శాశ్వతంగా దివ్యాంగురాలిగా జీవించాల్సిన దుస్థితి తలెత్తింది.

**కుటుంబానికి ఆమే ఆధారం:** అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన దేవరకొండ స్నేహలత బీఫార్మసీ పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. నిరుపేదలైన తల్లిదండ్రులు ఆదినారాయణ, లక్ష్మిలకు ఆర్థికంగా అండగా ఉంటున్నారు. చెల్లి అక్షితను ఇంటర్ చదివిస్తున్నారు. తల్లికి ఒంట్లో బాగోలేదని తెలియడంతో స్నేహలత బుధవారం రాత్రి హడావుడిగా అనంతపురం బయల్దేరారు. బస్సు ఇటిక్యాలపాడు వద్ద బోల్తా కొట్టడంతో ఆమె చేయి తెగి, సంఘటనా స్థలంలోనే పడిపోయింది. విరిగిపడ్డ అరచేతిని వదిలేసి పోలీసులు ఆమెను కర్నూలుకు పంపారు.

**కన్నీటిపర్యంతమవుతున్న యువతి తల్లిదండ్రులు:** ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంటే చేయి వస్తుందని ఎవరో చెప్పడంతో స్నేహలత ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. అరచేతిని తెచ్చుకుంటే ప్లాస్టిక్ సర్జరీ చేస్తామని వైద్యులు చెప్పడంతో బాధితురాలు తన బంధువును ఘటనా స్థలానికి పంపించారు. వారు అరచేతి భాగాన్ని కర్నూలు తీసుకొచ్చేసరికి సమయం మించిపోయింది. అందులోని కణాలన్నీ అప్పటికే నిర్వీర్యమైపోవడంతో దాన్ని అతికించడానికి అవకాశం లేదని వైద్యులు తేల్చి చెప్పారు.పోలీసులు తెగిపడిన చేతిభాగాన్ని కూడా ఆసుపత్రికి పంపించి ఉంటే మరికొన్ని నెలలకైనా ఆమెకు చెయ్యి వచ్చేదని, వారి పొరపాటుతో తమ కుమార్తె శాశ్వతంగా దివ్యాంగురాలిగా మారిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆసుపత్రికి వచ్చిన ఆర్టీసీ అధికారులు తాము ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించలేమని తెగేసి చెప్పేశారు. దీంతో బాధితురాలి బంధువులు వారి వాహనం ముందు బైఠాయించి, నిరసన తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం ఖర్చు భరించే స్థోమత లేకపోవడంతో యువతి తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు.

**దూసుకొచ్చిన మృత్యువు:** విజయనగరం జిల్లాలోని చీపురుపల్లి మండలం చొక్కారపాలెం గ్రామానికి చెందిన బొల్లు పైడిరాజు అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం అంపలాం గ్రామానికి చెందిన తమ్మిన చంద్రబోస్, విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం చొక్కారపాలెం గ్రామానికి చెందిన చొక్కర వెంకటరమణలు రొయ్య పిల్లలను తీసుకురావడం కోసం అదే గ్రామానికి చెందిన బొల్లు పైడిరాజు (35) సరకు రవాణా వాహనంలో కాకినాడ జిల్లా వేమవరం వెళ్లారు. అక్కడ సరకు ఎక్కించుకొని తిరుగుముఖం పట్టారు.శుక్రవారం వేకువజామున అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా సమీపంలో వాహన టైర్లలో గాలిని చెక్ చేయడానికి ఆపారు. వాహన డ్రైవర్ పైడిరాజు గాలిని చెక్ చేస్తుండగా వెనక నుంచి వచ్చిన బొలేరో వాహనం అతన్ని ఢీ కొట్టింది. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చంద్రబోస్, వెంకటరమణలు పైడిరాజును అంబులెన్సులో నక్కపల్లి ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఆసుపత్రికి అంబులెన్సులో తరలిస్తుండగా మార్గమధ్యంలో పైడిరాజు మృతి చెందాడు. మృతునికి భార్య, ఓ కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# విజయవాడ పోలీసుల కొత్త అస్త్రం

**డ్రంక్ అండ్ డ్రైవ్‌కు చెక్!**

**రోడ్డు ప్రమాదాల కట్టడికి కొత్త అస్త్రం**

**ఎరైవ్ - ఎలైవ్ కార్యక్రమాన్ని చేపట్టిన విజయవాడ పోలీసులు**

**మార్చి 1వ తేదీ నుంచి దీన్ని అమలు పరిచేందుకు ట్రాఫిక్ పోలీసు విభాగం ఏర్పాటు**



మద్యం మత్తులో ఒకరు, నిద్రమత్తులో ఇంకొకరు. కాలక్షేపంతో నిర్లక్ష్యం చేస్తుంది ఇంకొకరు. మద్యం తాగి వాహనాలు నడపడమే చట్టరీత్యా నేరం అయితే సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారు. అందుకే వీటిని కట్టడి చేసేందుకు గాను మద్యాన్నిసేవించి వాహనాలను యథేచ్ఛగా నడుపుతూ దొరికిన వారిపై కొత్త అస్త్రాన్ని ప్రయోగించనుంది విజయవాడ నగర ట్రాఫిక్ పోలీసులు. ఇప్పటి వరకు మద్యం మత్తులో పోలీసులతో అనవసరంగా గొడవలను పెట్టుకోవడం, దాంతో ఫలితంగా జైలు శిక్షలు పడిన చోదకుల సమాచారాన్ని మాత్రమే విధులు నిర్వహించే సంస్థల యజమానులకు తెలియజేసేవారు.

**రోడ్డు ప్రమాదాల కట్టడికి ఎరైవ్ – ఎలైవ్:** అయితే ఈ క్రమంలో పోలీసు అధికారులు మద్యాన్ని తాగిన వాహనదారులపై కేసులను నమోదు చేసేవారు. అక్కడితో ఆగకుండా కౌన్సెలింగ్, జరిమానాలను సైతం విధించేవారు. దీంతో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారికి ప్రతికూలత భావన ఉండేది. అందుకే ఈ విధమైన తప్పుడు భావనను పోగొట్టేందుకు నగర పోలీసులు విప్లవాత్మకమైన ప్రయోగానికి రంగాన్ని సిద్ధం చేస్తున్నారు.ప్రమాదాలను అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా ఇటీవల 'ఎరైవ్ – ఎలైవ్' అనే కార్యక్రమాన్ని పోలీసులు వినూత్నంగా చేపట్టారు. దీన్ని అనుసరించి ప్రతిరోజు విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై ఇబ్రహీంపట్నం, జి. కొండూరు పోలీసు స్టేషన్ల పరిధిలోని ఉన్నటువంటి దాదాపు 10 నుంచి 15 ప్రాంతాల్లో తనిఖీలు అదే విధంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. దీని ప్రకారం అతి వేగంతో వాహనాలను నడపడం, మద్యం మత్తు కారణంతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు ఓ ప్రాథమిక అంచనాకు వచ్చారు.

**మార్చి 1వ తేదీ నుంచి అమలు:** ఈ క్రమంలోనే మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు వాహనాలను నడిపినట్లయితే వారి ఉద్యోగాలకు స్వస్తి తప్పదనే సంకేతాలను స్పష్టంగా పంపనున్నారు. అందులో భాగంగానే విజయవాడ నగర సీపీ రాజశేఖరబాబు, ట్రాఫిక్ డీసీపీ షరీనా బేగం ఆదేశాలతో మార్చి 1వ తేదీ నుంచి దీనిని అమలు చేసేందుకు అధికార పోలీసు యంత్రాంగం విస్తృతంగానే ఏర్పాట్లు చేస్తోంది. అయితే తనిఖీల్లో చిక్కిన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమాచారాన్ని అదే విధంగా వారు విధులు నిర్వహిస్తున్న సంస్థల నుంచి చిరునామాలను క్రోడీకరించినట్లు ట్రాఫిక్ విభాగ అధికారులు వివరిస్తున్నారు.

**ఇలా చేస్తేనే అలా నడపకుండా ఉంటారు:** ఎక్కువ శాతం మందిలో తాము ఎంత మద్యాన్ని తాగినా సరే వాహనాన్ని సమర్థంగా నడుపుతామనే ధీమా అనేది ఉంటుందని ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్ అన్నారు. అయితే ఆ మత్తు ప్రభావం మాత్రం మెదడుపై తీవ్రంగా ఉంటుందన్న అవగాహన మాత్రం ఉండదని ఆయన తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చిక్కితే వారి వివరాలు ఆయా సంస్థల అధిపతులకు చేర్చాలని పోలీసు ఉన్నత అధికారులు యోచిస్తున్నారని వివరించారు. దీన్ని అమలు చేసినట్లయితే మాత్రం తమ ఉద్యోగం, పరువు – ప్రతిష్ఠలు పోతాయనే భయంతోనైనా మద్యం తాగి వాహనాన్ని నడపకుండా ఉంటారని ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

**నిబంధనలు:** మోటారు వాహనాల చట్టం ప్రకారం మద్యం మత్తులో వాహనం నడుపుతూ తొలిసారి పట్టుబడితే రూ.10 వేల జరిమానా, 6 నెలల వరకు జైలు శిక్ష లేదా రెండూ విధించే అవకాశముంది. రెండోసారి పట్టుబడితే రూ.15 వేల జరిమానా, రెండేళ్ల వరకూ జైలు శిక్ష లేదా రెండూ విధించవచ్చు. మూణ్నెల్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయాలి. అయితే ఇవేవీ పూర్తిస్థాయిలో అమలు కావట్లేదని పలువురంటున్నారు.

# వద్దన్నా డబ్బులిస్తారు తరువాత ఉన్నదంతా ఊడ్చేస్తారు

**రుణ యాప్ నిర్వాహకుల మాయాజాలంలో పడి అమాయకులు బలి**

**సులభంగా రుణం తీసుకోవచ్చని నమ్మించి మోసం**

**బెదిరింపు కాల్స్ వస్తే భయపడొద్దంటున్న పోలీసులు**




రుణ యాప్ నిర్వాహకుల మాయాజాలంలో పడి అమాయక ప్రజలు నిట్టనిలువునా మోసపోతున్నారు. యాప్‌ల ద్వారా సులభంగా రుణం తీసుకోవచ్చని నమ్మిస్తున్న నిర్వాహకులు మెల్లిగా ముగ్గులోకి లాగుతున్నారు. ఖాతాలో డబ్బులు వేసి ఆ తర్వాత అసలు రంగు బయటపెడుతున్నారు. ఫొటోలు మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్‌కు దిగుతున్నారు. ఈ మోసాల పట్ల ఎవరికీ చెప్పుకోలేక పోతున్న రుణగ్రహీతలు లోలోన కుమిలిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

**తక్షణం డబ్బు అందుతుందని :** ఆర్థిక అవసరాలు తక్షణ రుణ ఆశ వెరసి చాలామంది రుణయాప్‌ల ఉచ్చులో చిక్కుకుంటున్నారు. ఎటువంటి పత్రాలు అవసరం లేకుండానే సులభంగా రుణం పొందవచ్చు. ఫోన్ చేసిన క్షణాల్లోనే డబ్బు మీ ఖాతాలో జమ అవుతుందంటూ యాప్ నిర్వాహకులు నమ్మిస్తున్నారు. వారి మాటలు నమ్మి రుణాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఇక అంతే సంగతులు. ఉన్నదంతా సమర్పించుకోవాల్సిందే.

**లింక్ క్లిక్ చేస్తే అంతే సంగతులు :** రుణం ఖాతాలో జమ చేసే ముందు సదరు వ్యక్తులు ఫోన్‌కు కొన్ని లింకులు పంపుతారు. ఆ లింక్ క్లిక్ చేస్తే ఫోన్‌లో ఉన్న డాటాతో సహా ఫోటోలు సమస్తం కేటుగాళ్ల చేతిలోకి వెళ్లిపోతుంది. తీసుకున్న రుణం మొత్తం చెల్లించినా ఇంకా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోరినంత నగదు ఇవ్వాలంటారు. లేదంటే ఫోటోలను మార్ఫింగ్ చేసి అసభ్య చిత్రాలను ఆన్‌లైన్‌లో పోస్టు చేస్తామని బెదిరింపులకు గురి చేస్తారు.

**నకిలీ లోన్ ఆప్‌లతో మోసాలు :** నకిలీ లోన్‌యాప్‌ల వేధింపులు తాళలేక ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి 36 లక్షలకు పైగా పోగొట్టుకున్నాడు. సనత్ నగర్‌కు చెందిన 46 ఏళ్ల బాధితుడు రెండు లోన్ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. ప్రారంభంలో చిన్న మొత్తంలో రుణం తీసుకున్న బాధితుడు వాటిని సకాలంలోనే తిరిగి చెల్లించాడు. అయితే, బాధితుడి అనుమతి లేకుండానే నిర్వాహకులు భారీ మొత్తంలో నగదును అతని ఖాతాలో జమ చేస్తూ వచ్చారు. కేవలం 7 రోజుల గడువు అని చెప్పి నిర్వాహకులు వేధింపులు మొదలుపెట్టారు.

**వీటికి అనుమతి ఇవ్వకండి :** యాప్‌ను ఇన్‌స్టాల్ చేసే సమయంలో ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ అనుమతులు తీసుకున్న నిర్వాహకులు బాధితుడి ఫోటోలను సేకరించారు. ఆ ఫోటోలను అశ్లీల చిత్రాలుగా మార్చి బాధితుడి బంధువులు, స్నేహితులకు పంపిస్తామంటూ బెదిరింపులకు దిగారు. ఈ మానసిక వేధింపులకు భయపడిన బాధితుడు సెప్టెంబర్ 2025 నుంచి ఫిబ్రవరి 2026 మధ్య కాలంలో వారు సుమారు 64లక్షల 16వేల 242 చెల్లించాడు. నిందితులు బాధితుడికి పంపిన 29 లక్షలను మినహాయిస్తే నికరంగా 36 లక్షలకు పైగా నష్టపోయాడు."ప్రస్తుతం ఉన్న లోన్ ఆప్స్ అన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి లేకుండా ఉన్నవే. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి నాన్ అథంటికేటెడ్ ఆప్స్ కొన్ని వేల సంఖ్యలో ఉన్నాయి. ఇటువంటి ఆప్స్‌లో లోన్లు తీసుకుంటే ప్రజలు ప్రమాదంలో పడినట్లే. అందుకే ఇలాంటి ఆప్‌ల మోసాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి. ఒక వేల ఇలాంటి మోసానికి గురైనా వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి." – రెడ్డన్న, విశ్రాంత అదనపు ఎస్పీ

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :** లోన్ యాప్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం పోలీసులు, నిపుణులు సూచిస్తున్నారు. లోన్ యాప్‌లకు కాంటాక్ట్స్, గ్యాలరీ, కెమెరా, మెసేజ్‌ల యాక్సెస్ ఇవ్వవద్దని సూచిస్తున్నారు. వేధిస్తూ బెదిరింపు కాల్స్ వస్తే భయపడి డబ్బులు పంపవద్దని వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. లేదంటే https://cybercrime.gov.in/ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. ధృవీకరించిన యాప్‌లనే వాడాలని ఆర్‌బీఐ గుర్తింపు పొందిన బ్యాంకులు, ఆర్థిక సంస్థల యాప్‌ల ద్వారానే రుణాలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లో రిజిస్టర్డ్ లెండర్స్ జాబితాను తనిఖీ చేయాలంటున్నారు. సైబర్ భద్రతపై ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ కోసం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ హైదరాబాద్ వారి సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

Edited, printed and owned by Timmagalla Srihari, Published at 16-11-542/1 Gaddiannaram, Dilsukhnagar, Hyderabad Telanganastate
Printed at karshakartprinters, Vidyanagar Hyderabad, Telanganastate, Chiefeditor: Chamakura Raju RNINo.ApTel14145/2004